

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 137 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 17, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# పెద్ద జనాభాది.. పేదరికం !

● ఊరూరా ఉద్యమకారులే ● ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీలన్నీ తీసేస్తున్నారు ● మతం పేరుతో షెడ్యూల్ కులాలను మానవత్వానికి దూరం చేస్తున్నారు ● నిరుపేదలకు కావాల్సింది కడుపునిండా భోజనం కానీ కులం కాదు ● ప్రాణత్యాగాలను లెక్కచేయని ధైర్యవంతులు మాదిగలు ● వందల సంవత్సరాలుగా కుల వివక్షతను ఎదుర్కొంటున్నారు ● తక్కువ జాతీయలుగా నెట్టివేయబడుతున్నారు ● మాల మాదిగలు అంటే ప్రభుత్వాలకు ఎందుకంత భయం ● పేరు కలిగిన జనాభా పేదరికాన్ని అనుభవిస్తుంది ● ప్రశ్నార్థకంలో షెడ్యూల్ కులాల భవిష్యత్తు ● ప్రశ్నించడం మూలాన్నే వెనుకబడుతున్న మాదిగలు ● తక్కువ కులస్తులంటూ సమాజం వెక్కిరిస్తుంది ● మా ఆస్తులను ఆగంపాలు చేస్తున్నారు ● డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

షెడ్యూల్ కులాల జాబితాలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల వెనుకబాటుతనం స్పష్టంగా కనిపిస్తుందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గం అత్యంత వెనుకబాటుతనాన్ని అనుభవిస్తుండగా కాస్తంత అభివృద్ధి చెందిన మా మాల సోదరులు మాలకులస్తుల అభివృద్ధికి సహకరించలేకపోతుండడం ఎంతో బాధపడే విషయం అన్నారు.రాష్ట్రంలో బీసీ వర్గాలలో అత్యంత జనాభా కలిగిన ముదిరాజులు వెనుకబాటుతనంలోనే ఉన్నారని కొంత శాతం జనాభా అభివృద్ధి చెందిన అంతంత మాత్రానేతప్ప యావత్ కులం అభివృద్ధి చెందినట్లు కాదని తెలిపారు.వందల సంవత్సరాలుగా పేదరికం అనుభవిస్తూనే వందల సంవత్సరాలుగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తూ వందల సంవత్సరాలు బానిసత్వపు జీవితానికి అలవాటు పడిన మాదిగలు అగ్రవర్ణాలతో పోటీ పడుతున్నందునే ఇప్పటికీ కరుడుగట్టిన అణిచివేతలో బ్రతుకాల్సి వస్తుందని తెలిపారు.సంపన్న దేశాలుగా చెప్పబడుతున్న పొరుగు దేశాల్లో కూడా మాల మాదిగల జీవన విధానం మెరుగుపడినట్లుగా లేదని కేవలం భారత దేశంలో మాత్రమే కులం మతం ఉంటుందని ఇతర దేశాలలో కులానికి గాని మతానికి గాని జాతులకు గాని పెద్దగా ప్రాధాన్యతలు ఇవ్వరన్నది గుర్తుంచుకోవాలన్నారు.మాదిగలు మాదిగ ఉప కులాలు సుమారుగా 54 లక్షల మంది ఉంటుండగా మాలలు మాల ఉపకులాలు సుమారుగా 25 లక్షల పైన ఉండే ఆస్కారం కలదని 2024 జనాభా

- మిగతా 2లో..

## వీగిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లు

బీజేపీపై కవిత తీవ్ర ఆగ్రహం
ప్రతిపక్షాలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తాయని బీజేపీకి తెలుసన్నకవిత
తమకు సంఖ్యాబలం లేకపోయినా బీజేపీ హడావుడిగా బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శ
బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు
మహిళ నాయకత్వం వహిస్తున్న పశ్చిమ బెంగాల్ నుంచి ప్రారంభించాలని పిలుపు

4



## అపార్ట్‌మెంట్లలో ఈవీ చార్జింగ్ పాయింట్లు తప్పనిసరి

తెలంగాణ సర్కారు కొత్త పాలసీ
అపార్ట్‌మెంట్లలో ఈవీ ఛార్జింగ్ పాయింట్లు తప్పనిసరి చేసేలా కొత్త పాలసీ
ఈవీల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ చర్యలు
రాష్ట్రంలో ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరించాలని సీఎస్ ఆదేశం
ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల పర్యవేక్షణకు ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు



5

## పాత మిత్రుల కలయిక


3

ఢిల్లీలో టీడీపీ మిత్రులను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

## కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులకు
సమన్వయ కమిటీ ఏర్పాటు
కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో కమిటీ
మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తి చేయాలన్న ప్రభుత్వం

5




## ఇవాళ రాహల్ గాంధీ, ఖర్గే ఒక జాతీయ విపత్తును అడ్డుకున్నారు: రేవంత్ రెడ్డి

భారతదేశ చరిత్రలో సువర్ణదినంగా పేర్కొన్న రేవంత్ రెడ్డి
నల్ల బిల్లులను ఓడించేందుకు ఏకమైన వారికి ధన్యవాదాలు తెలిపిన సీఎం
స్టాలిన్, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్ సహా పలువురికి ధన్యవాదాలు తెలిపిన సీఎం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ (డీలిమిటేషన్) బిల్లు వీగిపోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే చారిత్రక రోజని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమై ఓ జాతీయ విపత్తును నివారించాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ బిల్లులను 'నల్ల బిల్లులు'గా అభివర్ణించిన ఆయన, వాటిని ఓడించేందుకు ఐక్యంగా నిలిచిన మిత్రపక్షాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, శరద్ పవార్, ఉద్ధవ్ థాక్రే, లాలూ ప్రసాద్ యాదవ్, హేమంత్ సోరెన్, ఫరూక్ అబ్దుల్లా, నవీన్ పట్నాయక్, అరవింద్ కేజ్రీవాల్, కమ్యూనిస్టు పార్టీల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. విపత్కర పరిస్థితుల్లో విపక్షాలన్నీ కలిసికట్టుగా నిలబడ్డాయని కొనియాడారు. చివరగా 'జై హింద్' అంటూ తన పోస్టును ముగించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# భాజపా ఎంపీ తేజస్వీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు నకరకంటి మోహన్ గౌడ్**



దశాబ్దాల ఉద్యమం, ఎన్నో బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్--పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత దురదృష్ట కరమని, ఇది తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నకరకంటి మోహన్ గౌడ్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. రాజకీయంగా కాంగ్రెస్‌కు నష్టం తెలిసినా, సోనియా గాంధీ పెద్ద మనసుతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు. బీజేపీ నేతలు తెలంగాణ పట్ల నిరంతర వ్యతిరేక ధోరణి కొనసాగిస్తున్నారని, 'బ్లాక్ డే' వంటి వ్యాఖ్యల ద్వారా ప్రజల భావోద్వేగాలను అవమానిస్తున్నారని విమర్శించారు. తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మోహన్ గౌడ్ డిమాండ్ చేశారు.

# అమావాస్యరోజున కొత్తకొండలో శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో వైభవంగా చండీ హోమం



**కొత్తకొండ, 17 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం చండీ హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. శుక్రవారం ఉదయం వేళల నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమై, గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశ స్థాపన అనంతరం చండీ హోమాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు నిర్వహించారు. హోమంలో దేవి అనుగ్రహం కోసం ప్రత్యేక ఆహుతులు సమర్పించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి కృప కోరారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక దర్శనం పొందారు. హోమం అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతుల్లో అన్ని కార్యక్రమాలను నిర్వహించగా, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహణ అధికారి పి. కిషన్ రావు మాట్లాడుతూ, భక్తుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు.

# పరకాలలో సంచలనం...

**మిస్సింగ్ కేసు సూపరి హత్యగా మారింది**

**భార్యతో సహా ఐదుగురు అరెస్ట్**

**వరంగల్, 17 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**





హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో మిస్సింగ్‌గా నమోదైన కేసు దారుణ సూపరి హత్యగా వెలుగులోకి వచ్చింది. భార్య, ఆమె ప్రియుడు, తమ్ముడు సహా ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేసి కేసును ఛేదించారు. ఏప్రిల్ 8, 2026 సాయంత్రం మడికొండ సాంబయ్య తన కుమారుడు మడికొండ సుమన్ భరత్ కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు అయింది. అనంతరం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి కీలక ఆధారాలను సేకరించి అసలు నిజాన్ని బయటపెట్టారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, మృతుడు సుమన్ భరత్ (38) కు 2012లో లావణ్యతో వివాహం కాగా, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. లావణ్యకు పరకాలలో నివసించే ఇమ్మడి నరేశ్‌తో అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ విషయం పై భర్తతో తరచూ గొడవలు జరుగుతూ, అతడు మద్యం సేవించి ఆమెను వేధించేవాడని తెలిసింది. దీంతో భర్తను హత్య చేయాలని లావణ్య పథకం రచించింది. లావణ్య తన తమ్ముడు పెండల రాజు, ప్రియుడు నరేశ్‌తో కలిసి గోవిందరావుపేటకు చెందిన చిరంశెట్టి వెంకటేశ్వర్లుకు రూ.5 లక్షలకు సూపరి ఇచ్చి, ముందుగా రూ.4.59 లక్షలు చెల్లించారు. ఈ కుట్రలో భూక్యా రాకేశ్‌ను కూడా భాగస్వామిగా చేసుకున్నారు. ఏప్రిల్ 3, 2026 రాత్రి సుమన్ భరత్‌ను ములుగు ప్రాంతానికి పిలిపించి, అక్కడి నుంచి వ్యవసాయ పొలానికి తీసుకెళ్లి మద్యం తాగించారు. మత్తులో ఉన్న సమయంలో బీర్ బాటిల్‌తో తలపై దాడి చేసి హత్య చేసి, అనంతరం శవంపై పెట్రోల్ పోసి దహనం చేశారు. ఈ ఘటనను వీడియోగా కూడా చిత్రీకరించారు. మరుసటి రోజు లావణ్యకు హత్యకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు చూపించి మిగతా డబ్బులు తీసుకున్నారు. అనంతరం ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు మృతదేహ అవశేషాలను సేకరించి సమీప వాగులో పడేశారు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి బూడిద, ఎముకలు, బీర్ బాటిల్ ముక్కలు, సిగరెట్ పీకలు వంటి కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే వాగులో పడేసిన అవశేషాలు, గోనె సంచి కూడా స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన ఆరు మొబైల్ ఫోన్లను పోలీసులు సీజ్ చేశారు. ఈ కేసులో ఏ1 మడికొండ లావణ్య, ఏ2 ఇమ్మడి నరేశ్, ఏ3 పెండల రాజు, ఏ4 చిరంశెట్టి వెంకటేశ్వర్లు, ఏ5 భూక్యా రాకేశ్ అనే ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. కుటుంబ కలహాలు, అక్రమ సంబంధాలు ఎంతటి దారుణాలకు దారి తీస్తాయో ఈ ఘటన మరోసారి స్పష్టంచేస్తుందని పోలీసులు తెలిపారు. వేగంగా కేసును ఛేదించిన పరకాల పోలీసుల పనితీరుపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# పెద్ద జనాభాది పేదరికం

మొదటి పేజీ తరువాయి

లెక్కలకు ఇప్పటికీ ఎంతో శాతం జనాభా పెరిగిందని ప్రభుత్వాలు తక్కువగా చూపిస్తూ నియంత్రిస్తున్నారని సరిగ్గా అలాంటి పరిస్థితి బీసీలు ఎదుర్కొన్నందువల్లే బీసీ కులగణనలో ప్రభుత్వం చూపిన లెక్కలను తప్పుపడుతూ అసెంబ్లీలో పెద్ద ఎత్తున రగడ జరిగిందని గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి జీవిస్తున్నది మాత్రం కేవలం మాల మాదిగ లేనంటు అందులో ప్రధానంగా పేదవాళ్ళేనంటూ గుర్తు చేశారు.భూమికి నోచుకోకుండా భుక్తికి నోచుకోకుండా జీవనానికి నోచుకోకుండా,జీవన విధానం మెరుగుపరచుకోలేకుండా అన్ని విధాలుగా వెనుకబాటుతనాన్ని అనుభవించడానికి ప్రధాన కారణం మాల మాదిగలను కులం పేరున మతం పేరున జాతుల పేరున సమాజం బయటకు నెట్టివేస్తున్నారని దాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. మాల మాదిగల ఐక్యత లోపిస్తున్నందున ప్రభుత్వాలు కుల విభజన పేరుమీద తీవ్రమైన వేధింపులకు పాల్పడుతున్నారని ప్రధానంగా మాదిగలను అణిచివేయడానికి కేంద్ర ప్రభుత్వం అధికార పవరును ఉపయోగించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వల్ల కాకపోవడంతో ఏకంగా సుప్రీంకోర్టు సహకారాన్ని తీసుకుంటున్నారని పేదరికంలో ఉన్న మాదిగ జాతిపై సుప్రీంకోర్టును ఆయుధంలా వాడుకోవడం ప్రభుత్వాలను ప్రశ్నించడం తగ్గిపోతుందన్న భ్రమల్లో ఉంటున్నారని అవన్నీ ఉత్త పగటి కలలేనంటూ హెచ్చరించారు.ఏ మనిషైనా భూమి మీద పుట్టిన రెండు నిమిషాల తర్వాత కానీ కులం మతం జాతి అనేది సమాజంలో పరిచయం చేయబడుతుందని తెలుపుతూ అదే షెడ్యూల్ కులాల విషయానికొస్తే తల్లి గర్భంలో ఉన్నది మొదలుకొని కుల వివక్షకులకు గురవుతూ గ్రామాల బయట తలదాచుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందని అలాంటి పరిస్థితుల్లో జన్మిస్తున్న పేదలందరూ చివరకు మూడు పూటల భోజనం చేసే పరిస్థితులు లేవన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మాదిగలను బానిసల కన్నా హీనంగా చూస్తున్నారని ఆంధ్రలో నైతే గ్రామ బహిష్కరణలు చేసే స్థాయి వరకు కులవివక్షత పెరిగిపోతుందని బాధపడ్డారు.ఆస్తుల సంపాదనలో వెనుకబడుతున్నప్పటికీ జీవన విధానంలో వెనుకబడుతున్నప్పటికీ విద్యా విధానంలో కాస్తంత మెరుగుతనాన్ని ప్రదర్శిస్తున్నందున ప్రశ్నించే ధైర్యం ప్రశ్నించే సాహసం కేవలం "మా" కులస్తులలోనే ఉంటుందందున అకినివేయబడడానికి అగ్రవర్ణాలు సంపాదనకు మరిగిన ఆస్తుల మాత్రమే కారణమన్నారు. కులాల ఆధారంగా ఆయా కులాలకు ఉండబడుతున్న జనాభా ఆధారంగా భూములను పసిగట్టినప్పుడు అగ్రవర్ణాల జనాభాకు రెండుమూడింతలు రెట్టింపుతో భూములు జాగలు ఆస్తులు ఉంటున్నాయని అలాంటప్పుడు తక్కువ జనాభా కలిగిన పెద్ద కులస్తులు తక్కువ కులస్తులను ఏ విధంగా దగ్గరికి చేర్చుకునే ఆస్కారం ఉంటుందో ప్రభుత్వాలు తెలపాలన్నారు.పేరుకు మాత్రం ప్రతి ఒక్కరు షెడ్యూల్ కులాలపై, మాల మాదిగలపై ఆధార అభిమానాలను కనపరుస్తున్నట్లు ప్రవర్తిస్తారని నిజాన్ని తెలపాల్సి వచ్చినప్పుడు షెడ్యూల్ కులాల వెనుకబాటుతనాన్ని ఏ ఒక్కరు గమనించకపోవడం ఏ ఒక్కరు వాళ్లను అలాంటి బాధల్లో నుండి బయటికి తీసుకురావడానికి ప్రయత్నాలు చేయకపోవడం జరగడం లేదన్నారు.కులమే మానవ జీవితాన్ని ప్రభావితం చేయాల్సి వస్తే అగ్రవర్ణాల్లో అన్ని రకాల ఆధిపత్యాలను వదిలేసి ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని అధికారాన్ని అనుభవించడం సంవత్సరాలు కాలం నుండి వాళ్లకే చెల్లుబాటు అయ్యే విధంగా వాళ్ల అనుకూల వర్గాన్ని అభివృద్ధి పరచుకోవడం సమాజంలో వింత పోకడలు పెరిగిపోతున్నాయన్నారు.ఏం చేసినా మాదిగలను మాత్రం అభివృద్ధి చెందనీయకూడదని జాతి జాతిని అణిచివేయాలని కులం పేరున మతం పేరున జాతి పేరున నిలువునా నిండముంచాలని ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు 100కు 100 శాతం నిజమవుతున్నాయని తెలిపారు.షెడ్యూల్ కులాల జనాభా లెక్కల ఆధారంగా రావాల్సిన ఉద్యోగాలు రావడం లేదంటూ,అదే జనాభా లెక్కల ఆధారంగా ఆస్తుల పంపకాల్లో ఎంతో కింది స్థాయికి పడిపోవడం,మరోవైపు అదే జనాభా లెక్కల ఆధారంగా విద్యా అవకాశాలు సరైన విధంగా అందకపోవడం,అదే జనాభా లెక్కల ఆధారంగా అన్ని రకాల సౌకర్యాలు దూరమవుతుండడం మనం చూస్తుండగానే జరిగిపోతున్నాయన్నారు.

**క్రైస్తవ సమాజాన్ని కాలరాస్తున్నారు**

భారత రాజ్యాంగం ప్రకారం క్రైస్తవులు కూడా ఇతర భారతీయులలాగే సమాన హక్కులు కలిగిన పౌరులు లేనట్టు గుర్తు చేశారు.వాళ్లకు కలిగిన ముఖ్య హక్కులలో ఆర్టికల్ 14 చట్టం ముందు అందరూ సమానమని తెలుపుతుండగా,ఆర్టికల్ 15 మతం ఆధారంగా వివక్ష చేయరాదు అంటూ తెలుపుతుందన్నారు.ఆర్టికల్ 16 ఉద్యోగాల్లో మతం ఆధారంగా వివక్ష చేయరాదంటూ తెలుపుతుండగా,ఆర్టికల్ 19 మాట్లాడే స్వేచ్ఛ సమావేశాలు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కులు కల్పించబడ్డాయన్నారు.ఆర్టికల్ 21 గౌరవంగా జీవించే హక్కును కల్పించగా, ఆర్టికల్ 25 క్రైస్తవులు తమ మతాన్ని నమ్మే ఆచరించే ప్రచారం చేసుకునే హక్కులు సంపూర్ణంగా కల్పించబడ్డాయని గుర్తు చేశారు.ఆర్టికల్ 26 చర్చిలు ప్రార్థన మందిరాలు పాఠశాలలు ఆసుపత్రులు స్థాపించి నిర్వహించే హక్కులు అనాదికాలం నుండి కల్పించబడ్డాయన్నారు ఆర్టికల్ 27 ఒక మతాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక పన్ను వేయరాదంటూ తెలుపుతుందన్నారు.ఆర్టికల్ 28 ప్రభుత్వ పాఠశాలలో బలవంతపు మత బోధన ఉండరాదు అనేది తెలుపుతుందన్నారు.ఆర్టికల్ 29 క్రైస్తవులు తమ సంస్కృతి భాష సాంప్రదాయాలను కాపాడుకునే హక్కు కల్పించబడతాయని గుర్తు చేస్తుండగా.ఆర్టికల్ 30 ఆధారంగా మైనార్టీ విద్యాసంస్థలు స్థాపించి నిర్వహించే హక్కులు కలవని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి దేశ చట్టాలను పాటించాలి ఇతర మతాలను గౌరవించాలి మతం పేరుతో ద్వేషం, హింసను ప్రోత్సహించకూడదు దేశా ఐక్యతను కాపాడాలి పనులు చెల్లించాలి ఓటు హక్కు వినియోగించాలి ప్రజాశాంతి నైతికతను కాపాడాలి ఈ విధంగా ప్రధానంగా గమనించాల్సిన విషయాలలో క్రైస్తవులకు మత ప్రచారం చేసే హక్కు ఉంది కానీ ఎవరిని బలవంతంగా డబ్బు చూపించి బెదిరించి మోసం చేసి మతమార్పిడి చేయించడం చట్టవిరుద్ధంగా భావించాల్సి ఉంటుందన్నారు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి తమ గౌరవం సమాన హక్కులు కల్పించబడుతున్నాయి అంటూ వాటిని ఈ లోకంలో స్వేచ్ఛగా అనుభవించుటకు అన్ని రకాల హక్కులు షెడ్యూల్ కులాలకు క్రైస్తవులకు కలవని భారత రాజ్యాంగం 100 శాతం గుర్తు చేస్తుందన్నారు.దేశవ్యాప్తంగా రెండో సంవత్సరాలుగా అగ్రవర్ణాలకు చెందిన నాయకులే ప్రభుత్వాలను పాలిస్తూ ఉంటుండగా దళితులకు కలిగిన ఆస్తులను అసైన్డ్ భూములను పూర్తిగా లాక్కొని అగ్రవర్ణాలు ఐదు నుండి పది శాతం ఆస్తుల పెంపకాల లిస్టులో చేరిపోయారని దానివల్లే దినదినం దిగజారిపోతున్న మాదిగ, మాల సామాజిక వర్గం ఆస్తులు కరిగిపోతూ అణిచివేత పెరిగిపోతూ జీవన విధానం కడ తేర్చబడుతూ ప్రభుత్వాల చేతుల్లో నలిగిపోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి టెక్నికల్ ఫెస్టులు దోహదం

**ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి**



**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

"విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో, సృజనాత్మకతను ప్రోత్సహించడంలో, సమగ్ర అభివృద్ధికి టెక్నికల్ ఫెస్టులు కీలక పాత్ర పోషిస్తాయి" అని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఏప్రిల్ 17 నుండి 19 వరకు మూడు రోజుల పాటు కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ "ఏథెరా--2026" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ అధ్యక్షతన విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల సమ్మేళనంగా రూపొందిన ఈ ఉత్సవం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా ఆచార్య ఎన్. రమణ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సాంకేతిక , సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించేందుకు "ఏథెరా--2026"ను ప్రత్యేకంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ఎన్ఐటీకి చెందిన ప్రొఫెసర్ పి. శ్రీహరి రావు విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రసంగించారు. కార్యక్రమ కన్వీనర్లు డా. చి. రాధిక, డా. ఎం.డి. ఆసిం ఇక్బాల్, డా. కె. సుమలత, డా. వి. మహేందర్, డా. ఎన్. సత్య ప్రసాద్, డా. కె. శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు. మొదటి రోజు ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పేపర్ ప్రెజెంటేషన్లు వంటి సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించగా, రెండవ రోజు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల కళాత్మక ప్రతిభకు వేదిక కల్పించనున్నారు. మూడవ రోజు క్రీడా పోటీలు , అలుమ్ని డే వేడుకలు నిర్వహించి పూర్వ విద్యార్థులతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేయనున్నారు. ఈ ఉత్సవానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. అభ్యాసం, సృజనాత్మకత, సహకారానికి "ఏథెరా--2026" ఉత్తమ వేదికగా నిలుస్తోంది.




# వామ్మో వీడు మాములోడు కాదు..

**అటెండర్ 'అప్-డేట్' అయ్యాడు..**

**బ్యాంకును 'అవుట్-డేట్' చేశాడు!**

**అతను ఓ బ్యాంకులో కాంట్రాక్టు ఉద్యోగి. ఈజీ మనీ కోసం అలవాటు పడ్డాడు. ఎలాగైనా భారీగా.సంపాదించాలనుకున్నాడు. పథకం వేశాడు. తాను పని చేసే బ్యాంకునే బురిడీ కొట్టించాడు. 2.65 కోట్ల రూపాయలు స్వాహా చేశారు. ఆ బ్యాంకు ఉద్యోగి.. బ్యాంకును ఎలా బురిడీ కొట్టించాడో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!**

**నల్లగొండ జిల్లా దేవరకొండలో జై భీమ్ న్యూస్**




నల్లగొండ జిల్లా దేవరకొండలో ఎస్ బి ఐ బ్యాంకు ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తోంది. దేవరకొండకు చెందిన చక్రపాణి డిగ్రీ చదివాడు. ఎస్ బి ఐ దేవరకొండ బ్రాంచ్‌లో కాంట్రాక్ట్ విధానంపై అటెండర్‌గా మూడేళ్లుగా పనిచేస్తున్నాడు. బ్యాంక్ సిబ్బందితో సఖ్యతగా మెలిగి చక్రపాణికి కంప్యూటర్ పరిజ్ఞానం ఉండడంతో సిబ్బంది పనులు చెప్పేవారు. కేవైసీ అప్‌డేట్ తదితరాల పనులను తమ ఐడీలతో బ్యాంకు సిబ్బంది చక్రపాణితో చేయించేవారు. ఇందుకోసం బ్యాంకు ఉద్యోగుల కంప్యూటర్లలో ఐడీ, పాస్ వర్డ్ ద్వారా లాగిన్ అయ్యేవాడు. ఎలాగైనా బ్యాంకును బురిడీ కొట్టించి కోట్లు సంపాదించాలనుకున్నాడు. సుదీర్ఘకాలం ఎలాంటి లావాదేవీలు నిర్వహించకుండా స్తబ్ధుగా మొబైల్ నెంబర్ లేని బ్యాంకు ఖాతాలపై అతని కన్నుపడింది. బ్యాంకు సిబ్బంది భోజనానికి వెళ్లిన సమయంలో వారి కంప్యూటర్లలో ఐడీ, పాస్ వర్డ్ ద్వారా లాగిన్ అయి ఇతర జిల్లాల్లోని ఎస్బీఐ శాఖల్లో స్తబ్ధుగా, ఫోన్ నంబర్ లేని ఖాతాల వివరాలు సేకరించాడు. చక్రపాణి ఆ ఖాతాల కేవైసీ కోసం అవసరమైన డాక్యుమెంట్ల సేకరించి తన ఫోన్ నెంబర్‌ను అప్‌డేట్ చేశాడు. నెట్ బ్యాంకింగ్ ద్వారా హైదరాబాద్, వరంగల్ శాఖలలోని కొందరి ఖాతాల నుండి డబ్బును తన మిత్రుల ఖాతాల్లోకి బదిలీ చేసేవాడు. తర్వాత వారి నుంచి తన ఖాతాకు బదిలీ చేయించుకునేవాడు. ఇలా పలువురి ఖాతాదారుల నుంచి రూ.2.65 కోట్లు స్వాహా చేశాడు. ఈ క్రమంలో హైదరాబాద్ ఎస్‌బీఐ శాఖకు చెందిన ఓ కస్టమర్ ఖాతా నుంచి నగదు బదిలీ చేయగా,మెసేజ్ రావడంతో ఖాతాదారుడు బ్యాంక్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అప్రమత్తమై బ్యాంకు అధికారులు 'తీగ లాగితే డొంక కదిలినట్లు' దేవరకొండ ఎస్బీఐ బ్రాంచి నుంచి ఆపరేటింగ్ చేస్తూ స్వాహా అయినట్లు గుర్తించడంతో చక్రపాణి మోసం బయట పడింది. బ్యాంక్ అధికారులు క్రపాణి బ్యాంకు ఖాతాను పరిశీలించగా.. హైదరాబాద్, వరంగల్, వివిధ శాఖలకు చెందిన పలువురి ఖాతాదారుల నుంచి రూ.2.65 కోట్లు బదిలీ చేసినట్లు తేలింది. అతడి స్నేహితుడి ఖాతాలో రూ.89 లక్షలు ఉండటంతో దాన్ని ఫ్రీజ్ చేశారు. ఈ ఘటనపై బ్యాంకు మేనేజర్ ఫణీంద్ర ఇచ్చిన ఫిర్యాదుతో దేవరకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం కాంట్రాక్టు ఉద్యోగి చక్రపాణి పరారీలో ఉన్నాడని పోలీసులు చెబుతున్నారు. ఈ కథనం ద్వారా తెలిసేది ఏంటంటే, డిజిటల్ కాలంలో కేవలం టెక్నాలజీ ఉంటే సరిపోదు. ( గోప్యత ) కూడా అంతే ముఖ్యం. బ్యాంకు సిబ్బంది తమ లాగిన్ వివరాలను ఒక కాంట్రాక్టు ఉద్యోగికి ఇవ్వడం అనేది నిబంధనలకు విరుద్ధం మాత్రమే కాదు, కోట్లాది రూపాయల ప్రజా ధనానికి ముప్పు కూడా.

# హీమోఫీలియా పై అవగాహన పెంపొందించాలి: వైద్యుల సూచనలు

**హన్మకొండ, 17 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ హీమోఫీలియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక జీఎంహెచ్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో హీమోఫీలియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని అదనపు డీఎంహెచ్వో డాక్టర్ టీ. మదన్‌మోహన్‌రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ నిఖిల జెండా ఊపి ప్రారంభించారు. కొత్తూరు ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీ కొనసాగింది. అనంతరం జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ మదన్‌మోహన్‌రావు, డాక్టర్ నిఖిల మాట్లాడుతూ హీమోఫీలియా ఒక జన్యు సంబంధిత వ్యాధి అని, ఈ వ్యాధి ఉన్నవారిలో రక్తం సరిగ్గా గడ్డకట్టకపోవడం వల్ల చిన్న గాయాలకే ఎక్కువసేపు రక్తస్రావం జరుగుతుందని తెలిపారు. ముక్కు, చిగుళ్ల నుంచి తరచుగా రక్తస్రావం, మోకాళ్లు వంటి సంధుల్లో రక్తం గడ్డకట్టడం (హీమార్థోసిస్) వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. సీటీ (క్లాట్టింగ్ టైమ్), బీటీ (బ్లీడింగ్ టైమ్) వంటి సులభ పరీక్షల ద్వారా హీమోఫీలియాను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చని, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా మాట్లాడుతూ జిల్లాలో ఇంకా నిర్ధారణ కాని హీమోఫీలియా కేసులు ఉన్నాయని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అనిల్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్లు జ్యోతి, సునీల్, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, ఏఎన్ఎంలు, ఆశాలు, బ్లడ్ బ్యాంక్, టి-డయాగ్నోస్టిక్స్ సిబ్బంది పాల్గొన్నారు.




# బీజేపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే నాయిని

**తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం**

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసే విధంగా కేంద్రంలోని బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చడం అత్యంత దుర్మార్గమైన చర్యగా ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రజాప్రతినిధులు ఇటువంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ముఖ్యంగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని అన్నారు.

**క్షమాపణలు చెప్పాలి --నాయిని డిమాండ్**

తెలంగాణ ప్రజలకు బీజేపీ కేంద్ర మంత్రులు, అలాగే ఎంపీ తేజస్వీ సూర్య తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటువంటి వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానపరచడమేనని స్పష్టం చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష**

బీజేపీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని, అభివృద్ధి, నిధుల కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. తెలంగాణతో పాటు ఇతర దక్షిణ రాష్ట్రాలను పక్కన పెట్టే కుట్ర జరుగుతోందని విమర్శించారు.

**కుట్ర బట్టబయలు అవుతోంది**

ఇటీవలి వ్యాఖ్యల ద్వారా బీజేపీ పార్టీ అసలు స్వరూపం బయటపడుతోందని, దేశాన్ని విభజించే విధానాలను అవలంబిస్తోందని నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం ద్వారా రాజకీయ లాభాలు పొందాలనే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.

**పరిణామాలకు బీజేపీదే బాధ్యత**

బీజేపీ నేతల వ్యాఖ్యలపై రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఎలాంటి పరిణామాలు జరిగినా, వాటికి పూర్తిగా బీజేపీ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజల మనోభావాలను గౌరవించకుండా మాట్లాడితే తగిన ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.



# భాజపా ఎంపీ వ్యాఖ్యలను నిరసిస్తూ పార్లమెంట్ మకర ద్వారం వద్ద ప్లాకార్డులతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ధర్నా




**న్యూ ఢిల్లీ / జై భీమ్ న్యూస్ :**

భాజపా ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్--పాకిస్థాన్ విభజనతో పోల్చిన వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తూ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ మకర ద్వారం వద్ద కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు ఫ్లాకార్డులను ప్రదర్శిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "బీజేపీ క్షమాపణలు చెప్పాలి", "తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలి" అంటూ నినాదాలతో పార్లమెంట్ ప్రాంగణం మార్మోగింది. భాజపా ఎంపీ తేజస్వీ సూర్యతో పాటు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. ధర్నాలో వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. దశాబ్దాల ఉద్యమం, ఎన్నో బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్--పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత దురదృష్టకరమని, ఇది తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. రాజకీయంగా కాంగ్రెస్‌కు నష్టం తెలిసినా, సోనియా గాంధీ పెద్ద మనసుతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు. బీజేపీ నేతలు తెలంగాణ పట్ల నిరంతర వ్యతిరేక ధోరణి కొనసాగిస్తున్నారని, 'బ్లాక్ డే' వంటి వ్యాఖ్యల ద్వారా ప్రజల భావోద్వేగాలను అవమానిస్తున్నారని విమర్శించారు. తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మంజులా అరవింద లింబావలి



**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు నగరంలోని మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే మంజుల అరవింద లింబావాలి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. తుబరహళ్లిలో రోడ్డు నిర్మాణం మరియు డ్రైనేజీ వ్యవస్థ పనులకు శంకుస్థాపన, హూడి వార్డులోని సీతారామనపల్యలో కాంక్రీట్ రోడ్డు పనులు మరియు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, నల్లూరహళ్లిలోని న్యూ టెంపుల్ రోడ్ బ్రిగేడ్ ఐఆర్‌వి నుండి సిద్ధపుర నల్లూరహళ్లి వరకు రోడ్డు రీ-ఆస్ఫాల్టింగ్ మరియు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులు, హూడి వార్డులోని పట్టందూర్ అగ్రహారంలో కాంక్రీట్ రోడ్డు పనులు మరియు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కడుగోడి వార్డు నెం. 97లో ఉద్యానవన సుందరీకరణ, నీటి సరఫరా కోసం బోర్‌వెల్ పనులు, రోడ్డు అభివృద్ధి మరియు డ్రైనేజీ వ్యవస్థ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల్ అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. పిళ్లప్ప, నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన డా. ప్రశాంత్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు

**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :**



హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన డా. కల్లెపల్లి ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా మంత్రి ని కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ డా. ప్రశాంత్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి ఉన్నత విద్యలో డాక్టరేట్ సాధించడం గర్వకారణమని తెలిపారు. సమాజ అభివృద్ధికి, ముఖ్యంగా యువతకు ప్రేరణగా నిలిచే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ఆయన సాధించిన విజయం హుస్నాబాద్ నియోజకవర్గానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని మంత్రి పేర్కొన్నారు. డా. కల్లెపల్లి ప్రశాంత్ హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామానికి చెందినవారు. ఆయన కాకతీయ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పట్టా పొందారు. విద్యాభ్యాస కాలంలోనే విద్యార్థి నాయకుడిగా చురుకుగా పనిచేసి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయ స్థాయిలో పలు ఉద్యమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. తన విద్యా ప్రయాణంలో గురువుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, స్నేహితుల సహకారం ఎంతో దోహదపడినట్లు డా. ప్రశాంత్ పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా పరిశోధనలు కొనసాగించి, విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలవాలని తన లక్ష్యంగా తెలిపారు.

# పాత మిత్రుల కలయిక

**ఢిల్లీలో టీడీపీ మిత్రులను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి**
**పార్లమెంట్ లాబీలో కేశవ్, నరేంద్రలతో ముచ్చటించిన సీఎం**
**'ఎక్స్' వేదికగా పాతమిత్రులం కలుసుకున్నాంటూ కేశవ్ ట్వీట్**
**వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ టీడీపీ నాయకులు**

**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో తాను కలిసి పనిచేసిన పాత మిత్రులను కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్రలను పార్లమెంట్ లాబీలో కలిసి కాసేపు ముచ్చటించారు. ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ వేం నరేందర్ రెడ్డి కూడా ఉన్నారు. వీరు నలుగురు గతంలో తెలుగుదేశం పార్టీలో పనిచేశారు. రాష్ట్ర విభజన తదనంతర పరిణామాల నేపథ్యంలో, రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డిలతో సమావేశమైనట్లు పయ్యావుల కేశవ్ 'ఎక్స్' వేదికగా 'పాత మిత్రుల కలయిక' అంటూ పోస్టు పెట్టారు. రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశామని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నరేందర్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# పింగిళిలో సురక్షిత ప్రయాణ అవగాహనా కార్యక్రమం!






**వడ్డేపల్లి / జై భీమ్ న్యూస్ :**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రోగ్రామ్ 99 రోజులలో భాగంగా మండల్ లెవెల్ ప్రోగ్రామ్ ఆధారంగా ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, తెలంగాణలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడానికి పోలీస్ , రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 నుండి 18, 2026 వరకు అరైవ్ అలైవ్' సురక్షిత ప్రయాణ అవగాహనా కార్యక్రమం వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, 'అరైవ్-అలైవ్' వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా టూవీలర్స్ హెల్మెట్,ఫోర్ వీలర్స్ సీట్‌బెల్ట్ ధరించడం, వేగ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంచుతున్నారని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు తీవ్రమైన గాయాల నుండి కాపాడుతుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీలో పాల్గొని రోడ్డుపై హెల్మెట్ లేకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని నినాదాలతో ప్రజలకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ కవిత, రామా రత్నమాల, డాక్టర్ వి మమత, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ జ్యోతి, ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ బి సువర్ణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించే కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**ఏటూరునాగారం, 17 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



జగిత్యాల ఉద్యమ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉండేలా ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించే కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విలేకర్ల సమావేశం లో మాట్లాడుతు సోమవారం జగిత్యాలలోని జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లో చేరాబోతున్న సందర్బంగా ములుగు జిల్లా నుంచి జగిత్యాలలో జరగబోయే బహిరంగ సభకు ములుగు జిల్లా నుండి వేలాది మంది ప్రజలు నాయకులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలి. జగిత్యాల ప్రజల సమస్యలపై జీవన్ రెడ్డి చూపిన పట్టుదలను కెసిఆర్ ను చిన్న బిడ్జ్ కావాలని జీవన్ రెడ్డి కోరగానే వెంటనే బోర్నపల్లి వద్ద రూ. 75 కోట్ల వ్యయంతో వంతెనను మంజూరు చేశారాని తెలిపారు ఇది కెసిఆర్ ప్రజా సమస్యలపై స్పందించే తీరు జీవన్ రెడ్డికి నచ్చింది జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లో చేరికతో బలాన్నిస్తుందని మళ్ళీ కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడానికి ఇది దోహదం చేస్తుందని జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు అభిప్రాయపడుతున్నారు

# జనగణన తర్వాతే మహిళా బిల్లు

**మాలలకు జరిగిన అన్యాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన రామచందర్ రావు**



**వరంగల్, 17 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

దేశవ్యాప్తంగా సమగ్ర జనగణన నిర్వహించిన తర్వాతే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని జేఎంఎం గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు అంకేశ్వరపు రామచందర్ రావు డిమాండ్ చేశారు. ప్రస్తుతం పాత గణాంకాలను ఆధారంగా చేసుకుని మహిళా బిల్లు తీసుకురావడం తగదని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించాలంటే ముందుగా దేశవ్యాప్తంగా తాజా జనగణన చేపట్టి, దాని ఆధారంగా డిలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేసి తర్వాతే మహిళా బిల్లును అమలు చేయాలని ఆయన సూచించారు. లేదంటే ఈ బిల్లు వాస్తవ ప్రయోజనాలను అందించకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఉపయోగపడే ప్రమాదం ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో అగ్రవర్ణాలకు మాత్రమే అధిక లాభం చేకూరే అవకాశం ఉందని, దళిత, బహుజన, బడుగు బలహీన వర్గాల మహిళలకు ఆర్థిక, సామాజిక పరిమితుల కారణంగా తగిన ప్రాతినిధ్యం లభించదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఈ విధమైన చట్టాల ద్వారా దక్షిణ భారత రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఇక తెలంగాణలో నిర్వహించిన 2024 జనగణనపై కూడా రామచందర్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మాల సమాజానికి అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ, ఇతర కులాల జనాభాను ఎక్కువగా చూపించి మాల కులాన్ని తక్కువగా చూపించడం అన్యాయమన్నారు. మాల ఉపకులాలను వేర్వేరుగా చూపించి మొత్తం జనాభాను తగ్గించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. 2011 జనగణనతో పోలిస్తే 2024లో మాలల సంఖ్యలో గణనీయమైన తేడాలు చూపించడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికప్పుడు మద్దతు ఇస్తూ వచ్చిన మాల సమాజాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుని మరోసారి పారదర్శకంగా, సమగ్రంగా జనగణన నిర్వహించాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు. జై భీమ్ నినాదాలతో ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# దళితుని బ్లాక్ మెయిల్ చేసి వేధిస్తున్న జగదీష్ పై చర్యలు తీసుకోవాలి

**టి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గాజర్ల రాజు మాదిగ**



**మంగపేట, 17 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన సిద్ధ బత్తుల జగదీష్ రావు గత కొంతకాలంగా మా దళిత సామాజిక కులానికి చెందిన మేడిపల్లి వెంకటేశ్వర్లు అతని భార్య వినోద దేవిని అనేక రకాలుగా బెదిరింపులకు గురి చేస్తూ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తూ మానసికంగా ఇబ్బందులు పెడుతున్నాడని టిఎంఆర్పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గాజుల రాజు మాదిగ ఆరోపించారు. ఈ సందర్భంగా గాజుల రాజు మాదిగ మాట్లాడుతూ మా దళిత సామాజిక కులానికి చెందిన వెంకటేశ్వర్లు అతని భార్య వినోద దేవి భూమి లేకుండా అక్రమంగా భూమి ఉన్నట్లు ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని ఆరోపిస్తూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సమాజంలో ఉన్న గుర్తింపుని చూసి ఓర్వలేక వెంకటేశ్వర్లు అతడి కుటుంబం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడు అని అన్నాడు సిద్ధ బత్తుల జగదీశ్వర్ రావు సొంత తండ్రిని ఓర్వలేక అతనిపై కూడా దాడి చేసి ఇంట్లో నుండి వెళ్లగొట్టాడు అతనిపై గతంలో రౌడీ షిటర్ కేసు కూడా ఉంది. నేను మంత్రి పిఏ అని చెప్పుకుంటూ గతంలో అనేక అక్రమాలు చేసింది నువ్వు కదా జగదీష్ నువ్వు చేసిన పనులు మంత్రికి తెలిసి నీకు అనేకసార్లు కాంగ్రెస్ పార్టీ వారిని కూడా ఇచ్చింది అది తెలుసుకొని మాట్లాడు ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే మా దళిత సంఘం ఊరుకునేది లేదు అని అన్నారు వెంకటేశ్వర్లు భూమి లేకుండా పట్టా పాస్ బుక్ పొందితే అధికారులు విచారణ చేసి నిజం నిరూపణ అయితే చట్ట ప్రకారం వారు చర్యలు తీసుకుంటారు కానీ నీకెందుకు నీ భూమి ఏమైనా ఆక్రమించుకున్నాడా వెంకటేశ్వర్లు గతంలో మా దళితుడైన వెంకటేశ్వర్ల నుండి మీ కూతురు పెళ్లికి ఇండ్లు కొనడానికి ట్రాక్టర్ ఫైనాన్స్ కోసం దళితుల సహాయం కోరిన సంగతి మర్చిపోయావా జగదీష్ కావాలనే కక్ష కట్టి మా దళితుడిని సమాజంలో ఇబ్బందులకు గురిచేస్తూ చట్టప్రకారం న్యాయం పోరాటం చేస్తామని రాజు హెచ్చరించారు.

# వీగిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లు

**బీజేపీపై కవిత తీవ్ర ఆగ్రహం**

**ప్రతిపక్షాలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తాయని బీజేపీకి తెలుసన్నకవిత**

**తమకు సంఖ్యాబలం లేకపోయినా బీజేపీ హడావుడిగా బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శ**

**బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు**

**మహిళ నాయకత్వం వహిస్తున్న పశ్చిమ బెంగాల్ నుంచి ప్రారంభించాలని పిలుపు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ మేరకు ఆమె ఒక వీడియోను విడుదల చేశారు. బీజేపీ దేశ ప్రజలను మరోసారి మోసం చేసిందని కవిత మండిపడ్డారు. అన్నీ తెలిసే బీజేపీ ఈ బిల్లును ప్రవేశపెట్టిందని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజనను మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపెట్టడం వల్ల ప్రతిపక్షాలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తాయని అధికార పార్టీకి ముందే తెలుసని అన్నారు. అయినప్పటికీ ఈ బిల్లులను కలిపి తీసుకువచ్చిందని అన్నారు. తమకు అవసరమైన సంఖ్యాబలం లేదని తెలిసినప్పటికీ ప్రభుత్వం ఈ బిల్లును హడావుడిగా ప్రవేశపెట్టిందని ఆరోపించారు. భారత మహిళల భావోద్వేగాలను బీజేపీ రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకుందని ధ్వజమెత్తారు. మహిళలందరూ ఈ మోసాన్ని గుర్తించి, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఒక మహిళ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్నారని, కాబట్టి బీజేపీ పతనాన్ని అక్కడి నుంచి ప్రారంభించాలని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని దీని ద్వారా నిరూపితమైందని అన్నారు. బీజేపీ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆడబిడ్డలు కూడా బీజేపీ చేసిన మోసాన్ని గుర్తించాలని అన్నారు. బెంగాల్‌లోని మీ స్నేహితులు, సన్నిహితులకు మమతా బెనర్జీకి ఓటు వేసి గెలిపించాలని చెప్పాలని కోరారు.

# కుల గణన నివేదిక ప్రకారం మాదిగల జనాభా

**శాతానికి తగినట్టుగా 10 నుండి 11% రిజర్వేషన్లు కేటాయించాలి**

**మంద కృష్ణ మాదిగ గారి మాటలు కుల గణన రిపోర్ట్ ద్వారా నిజమయ్యాయి**

**ఆనాడు 9% రిజర్వేషన్ ను స్వాగతించిన వాళ్ళు జాతి ద్రోహులు**

**అన్ని రకాల ప్రభుత్వ నియామకాల్లో 11% వాటా మాదిగలకు ఇవ్వాలి**




**(కేయూ జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ఏకైక కులం మాదిగలు మాత్రమే అని గత 12 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్న ప్రకటన సత్యమని కుల గణన రిపోర్ట్ రుజువు చేసిందని, మా జనాభా 10% నుండి 11% ఉందని, ఎస్సీ వర్గీకరణలో కూడా మాకు అంతే వాటా కేటాయించాలని మంద కృష్ణ మాదిగ గతంలో లేవనెత్తిన ప్రశ్నలు సంపూర్ణ న్యాయమని కుల గణన రిపోర్ట్ తో స్పష్టం అయిందని బొచ్చు తిరుపతి మాదిగ అన్నారు..కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహంలో ఎం ఎస్ ఫ్ కేయూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బొచ్చు తిరుపతి మాదిగ "మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన నివేదికలో మాదిగల జనాభా 10.43 % గా తేలిందని దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు 10 నుండి 11% రిజర్వేషన్లు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చే సమయంలోనే 9% రిజర్వేషన్ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళారు.అయినా రేవంత్ రెడ్డి ఆనాడు న్యాయం చేయలేకపోయారు.ఇప్పుడు వచ్చిన కుల గణన రిపోర్ట్ ద్వారా మాదిగల జనాభా శాతం గణంకాలతో సహా బుజువైందని , ఇప్పుడైనా రేవంత్ రెడ్డి వైఖరిలో మార్పు తెచ్చుకొని న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు. సందర్భం వచ్చినప్పుడు న్యాయం చేస్తామని మాట్లాడిన ముఖ్యమంత్రి ఆ సందర్భం ఇప్పుడు వచ్చిందని గుర్తించాలని అన్నారు.మంద కృష్ణ మాదిగ గారు జనాభా ప్రకారం మాదిగలకు 11% శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ముఖ్యమంత్రి మెప్పు కోసం కొంతమంది జాతి ద్రోహులు మాదిగ మేధావుల ముసుగులో 9% రిజర్వేషన్లను స్వాగతించి మాదిగ జాతికి తీరని అన్యాయం చేశారని అన్నారు. అలాంటి ద్రోహులకు కుల గణన రిపోర్ట్ చెంప పెట్టు లాంటిదని అన్నారు. మాదిగల జనాభా శాతానికి కన్న తక్కువ శాతం రిజర్వేషన్లు రావడాన్ని స్వాగతించిన ద్రోహులు ఇప్పుడు మాదిగ ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. కీలక ఘట్టంలో జాతికి వెన్నుపోటు పొడిచి తీరని ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. ద్రోహం ఎప్పటికైనా ఓడిపోతుందని సత్యమే ఎప్పటికైనా గెలిచి తీరుతుందని అన్నారు. జాతికి ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించి మాట్లాడే అర్హత ఇకపై లేదని అన్నారు. అన్ని రకాల ప్రభుత్వరంగ నియామకాల్లో 11% వాటా మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.అత్యధిక జనాభా కలిగిన మాదిగలు శాసనమండలిలో , లోక్ సభ లో, రాజ్యసభలో, నామినేటెడ్ పోస్టులో ఒక్కరు కూడా లేరని, ఈ అన్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఫ్ కేయూ ఇంచార్జీ వడ్డేపల్లి మధుకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి అడ్డూరి గణేష్ మాదిగ, సహాయ కార్యదర్శి అరపల్లి తిలక్ వర్మ, ఎర్రోళ్ల రవి మాదిగ, దివాకర్ మాదిగ, అర్జున్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు డిమాండ్**



**తల్లాడ/ఖమ్మం, 17 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 15 శాతం రిజర్వేషన్లలో వర్గీకరణ ప్రకారం జనాభా ప్రాతిపదికన 11% రిజర్వేషన్లు మాదిగల కేటాయించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ లోపాల పైన తెలంగాణ గవర్నమెంట్ అనుసరించిన లోపాల పైన ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్పి జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చెప్పిన విధంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 15 శాతం రిజర్వేషన్లలో వర్గీకరణ ప్రకారం జనాభా ప్రాతిపదికన 11% రిజర్వేషన్లు మాదిగల కేటాయించాలని కోరారు. అదేవిధంగా మాదిగల జనాభా 10 నుండి 11% ఉంటుందని మా అధినేత మందకృష్ణ మాదిగమొదటి నుండి చెబుతున్నారు. అది కుల గణన సర్వేతో స్పష్టమైందని అన్నారు. కుల గణన ఇంకా పూర్తిస్థాయిలో శాస్త్రీయంగా జరగలేదని అలా జరిగితే మా జనాభా ఇంకా రెట్టింపు స్థాయిలో పెరుగుతుందనేది నిజమని తెలిపారు.కొంతమంది మేధావుల ముసుగులో జాతికి అన్యాయం చేసే విధంగా కేటాయించిన 9 శాతం రిజర్వేషన్లను స్వాగతించారు.వారు జాతికి ద్రోహం చేశారు అనేది రుజువైందని అన్నారు.పాలకుల మెప్పు కోసం జాతికి అన్యాయం చేసే విధంగా వ్యవహరించిన ద్రోహులకు జాతిలో స్థానం ఉండదని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే సందర్భంలోనే మంద కృష్ణ మాదిగ 11% శాతం వాటా మాదిగలకు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారని అన్నారు.మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుతం రేవంత్ రెడ్డి మీదనే ఉన్నదని అన్నారు.మాదిగల్లో ఉన్న పేదరికం తొలగించడానికి అన్ని రకాల నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ జాతి మరింత సంఘటితం కావాలని.బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల అత్యున్నత కమిటీలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు చోటు కల్పించినందుకు దేశ ప్రధానమంత్రినరేంద్ర మోడీకి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు.ఇది మా జాతికి లభించిన గొప్ప గుర్తింపు,గౌరవం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ,ఎంఎస్ పి జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వర్లు మాదిగ,జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల ఈదయ్య,రాష్ట్ర నాయకులు చిలకా నాగరాజు,రాష్ట్ర నాయకులు గాజుల నరసింహరావు,జిల్లా నాయకులు కనకం జనార్దన్ మాదిగ,టౌన్ అధ్యక్షులు బాకీ శ్రీను, సూర్యపల్లి నాగేశ్వరరావు, బుట్టి నాగేశ్వరరావు, చాగంటి నరసింహారావు, కర్రీ ఉపేందర్,చిలుముల వెంకటేష్,తోళ్ళ వెంకన్న, తోళ్ళ సురేష్,మర్రికంటి శేఖర్ ఎం7 న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా రిపోర్టర్ ఆదూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# జయగిరి సబ్ సెంటర్ పనులు నిలిచిపోవడంతో ఆగ్రహం





**వెంటనే పూర్తి చేయాలని సర్పంచ్ వెంకటేశ్వర్లు హెచ్చరిక**

**హన్మకొండ జిల్లా/జయగిరి, 17 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హాసన్‌పర్తి మండలం జయగిరి గ్రామంలో నిర్మాణంలోనే నిలిచిపోయిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం (సబ్ సెంటర్)పై గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ బృందం సమగ్ర తనిఖీ నిర్వహించింది. ఈ తనిఖీలో బయటపడిన పరిస్థితులు గ్రామ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వ నిధులతో ప్రారంభించిన ఈ భవనం పనులు ఏళ్లుగా మధ్యలోనే నిలిచిపోవడం, నిర్మాణం పూర్తికాకుండా వదిలేయడం, ప్రాంగణం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవడం వంటి అంశాలపై సర్పంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం చుట్టూ పెరిగిన పొదలు, వాడుకలో లేని నిర్మాణ సామగ్రి, రక్షణ లేకుండా ఉన్న నిర్మాణం ప్రమాదకరంగా మారిందని తెలిపారు. గ్రామంలో ప్రాథమిక వైద్య సేవలు అందించే కేంద్రం లేకపోవడంతో గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. చిన్న అనారోగ్యాలకే ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి వైద్యం అందక ప్రాణాపాయం ఏర్పడే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిర్మాణం కోసం ఖర్చు చేసిన ప్రభుత్వ నిధులు వృథా కావడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యత వహించాల్సిన కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "గ్రామ ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే పనులు పునఃప్రారంభించి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలి. అవసరమైన నిధులు విడుదల చేసి కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలి. లేనిపక్షంలో గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం" అని హెచ్చరించారు. అదేవిధంగా ప్రస్తుతం పనిచేస్తున్న తాత్కాలిక ఉప కేంద్రంలో సిబ్బంది కొరత, మందుల లభ్యత లోపం, సరైన వైద్య పరికరాల లేమి వంటి సమస్యలను కూడా బృందం గుర్తించింది. కనీస సౌకర్యాలు లేకుండా వైద్య సేవలు అందించడం సిబ్బందికి భారంగా మారిందని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వాన్ని వేడుకుంటూ, "మా గ్రామానికి ఆరోగ్య కేంద్రం అత్యవసరం. ఇక ఆలస్యం చేయకుండా నిర్మాణాన్ని పూర్తి చేసి, వైద్య సిబ్బందిని నియమించి మెరుగైన సేవలు అందించాలి" అని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలో వార్డు సభ్యులు రంజిత్ కుమార్, బొజ్జ చిన్న రాజు, కొంగంటి హేమంత్, రేఖ కృష్ణం రాజు, బత్తిని అనూష సుమన్, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య హక్కుల పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పనులు పూర్తి చేయాలని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

# క్షతగాత్రులని గోల్డెన్ అవర్‌లో సరైన చికిత్స అందిస్తే బ్రతుకుతారు





ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు

(హనుమకొండ జై భీమ్ న్యూస్)

రోడ్డు ప్రమాదాల్లో ప్రమాదం జరిగిన గంటలోపు క్షతగాత్రులను ఆస్పటల్కు తరలించి చికిత్స అందితే వారు క్షతగాత్రులు జీవించే అవకాశాలు అధికమని ట్రాఫిక్ అదనపు డీసీపీ తెలిపారు. ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమం 5వ రోజు సందర్భంగా ఈ రోజు రోడ్డు ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనపై ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హన్మకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో గోల్డెన్ అవర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంట అయిన "గోల్డెన్ అవర్"లో బాధితులకు అందించే వైద్య సహాయం ప్రాణాలను రక్షించడంలో ఎంత ముఖ్యమో వైద్యులు వివరించారు. అదేవిధంగా సీపీఆర్ పద్ధతిని ప్రత్యక్ష ప్రదర్శనతో చూపించి, సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ అందించారు. గుండె ఆగిన సందర్భాల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చో వివరంగా వైద్యులు వివరించారు .అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న "రాహ్-వీర్" పథకం, "పీఎం రాహత్ పథకాలపై పోలీస్ సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో ట్రాఫిక్ విధుల్లో నిత్యం సేవలందిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి అధికారుల చేతుల మీదుగా కూలింగ్ గ్లాసులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అదనపు డీసీపీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం అందించే సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు ట్రాఫిక్ సత్యనారాయణ, నర్సింహా రావు,హనుమకొండ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు వరంగల్, హనుమకొండ, కాజీపేట, సీతారెడ్డి, వెంకన్న, సుజాత తో పాటు హనుమకొండ ఇన్స్పెక్టర్ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ మరియు లా & ఆర్డర్ విభాగాలకు చెందిన సుమారు 100 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజా దర్బార్'

నేడు రాయినిగూడెం, సర్వాపురంలో కార్యక్రమం



ములుగు, 17 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)

ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. శనివారం ములుగు మండలంలోని రాయినిగూడెం, సర్వాపురం గ్రామాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రాయినిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు, సర్వాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరవుతారు. ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కార మార్గాలను చూపడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాయినిగూడెం, సర్వాపురం గ్రామాలకు చెందిన ప్రజలు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ఉన్న ఇబ్బందులను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఆర్డీఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు


కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో కమిటీ

మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తి చేయాలన్న ప్రభుత్వం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

బీఆర్ఎస్ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో కమిటీని వేసింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తి చేయాలని కమిటీని ఆదేశించింది. కల్నల్ పరీక్షిత్ మెహ్రా నీటిపారుదల, టన్నెలింగ్ నిపుణులు. మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను సమన్వయం చేయడం, నిర్ణీత కాల వ్యవధిలో ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకురావడంపై కమిటీ పనిచేయనుంది. వారానికి రెండుసార్లు సమావేశమై పురోగతిని సమీక్షిస్తుంది. ప్రతిరోజూ జరిగే పనులపై రోజువారీ పురోగతి నివేదికలను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే కీలకమైన పరీక్షలను పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. బ్యారేజీల పునాదుల పటిష్ఠతను తెలుసుకోవడానికి మే 30వ తేదీ లోపు జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. సెంట్రల్ వాటర్ కమిషన్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలు, అనుమతుల మేరకు మాత్రమే ఈ మరమ్మతులు సాగనున్నాయి. ముందుగా అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, మేడిగడ్డను పాక్షికంగానైనా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

## మిని డైరీ పథకానికి దరఖాస్తుల గడువు పొడిగింపు



హన్మకొండ, 17 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)

జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న మిని డైరీ పథకం (2 పాడి గేదెలు)కు సంబంధించిన దరఖాస్తుల గడువును మరోకసారి పొడిగించినట్లు అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ పథకానికి దరఖాస్తుల రిజిస్ట్రేషన్ గడువును ఈ నెల 23వ తేదీ (23-04-2026) వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులముల సేవా సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాద్ వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండ జిల్లాలోని అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ (https://tgobmmsnew.cgg.gov.in) ద్వారా తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని జిల్లా కార్యనిర్వాహణ సంచాలకులు సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## అపార్ట్‌మెంట్లలో ఈవీ చార్జింగ్ పాయింట్లు తప్పనిసరి

తెలంగాణ సర్కారు కొత్త పాలసీ

అపార్ట్‌మెంట్లలో ఈవీ ఛార్జింగ్ పాయింట్లు తప్పనిసరి చేసేలా కొత్త పాలసీ

ఈవీల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ చర్యలు

రాష్ట్రంలో ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరించాలని సీఎస్ ఆదేశం

ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల పర్యవేక్షణకు ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇకపై రాష్ట్రంలోని అపార్ట్‌మెంట్ భవనాల బేస్‌మెంట్‌లో ఈవీ ఛార్జింగ్ పాయింట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. ఈ మేరకు ఇంధన శాఖ కసరత్తు చేస్తోందని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ తెలిపారు. ఈ నిర్ణయంతో నగరవాసులకు ఇళ్లలోనే సులువుగా ఛార్జింగ్ చేసుకునే సౌకర్యం కలగనుంది. శుక్రవారం నాడు సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నవీన్ మిట్టల్ ఈ విషయాన్ని వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛమైన ఇంధన వినియోగం లక్ష్యంగా ఈవీల వాడకాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని సీఎస్ నొక్కిచెప్పారు. ఈవీ వినియోగదారుల్లో విశ్వాసం పెంచేందుకు బలమైన, విస్తృతమైన ఛార్జింగ్ నెట్‌వర్క్ చాలా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమగ్రమైన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా, విశ్వసనీయంగా ఉండేలా చూడాలన్నారు. అలాగే, రాష్ట్రంలోని ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను మ్యాప్ చేయడానికి, పర్యవేక్షించడానికి ఒక కేంద్రీకృత, రియల్-టైమ్ డాష్‌బోర్డ్‌ను అభివృద్ధి చేయాలని కూడా సీఎస్ సూచించారు. ఈ సమీక్షలో రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, టీజీఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రవాణా కమిషనర్ ఇళంబరితి, టీజీఐఐసీ వీసీ, ఎండీ శశాంక, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, టీజీరెడ్కో ఎండీ అనీల వావిళ్ల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రామచందర్ రావు వ్యాఖ్యలపై డీసీసీ ఫైర్

దశాబ్దాల కాలయాపనపై సమాధానం చెప్పాలి: ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హన్మకొండ, 17 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)

హనుమకొండలో బీజేపీ నేత రామచందర్ రావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని, అలాంటి వ్యాఖ్యలను సమర్థించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. వేయిస్తంభాల గుడి పునర్నిర్మాణం విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు. కళ్యాణ మండపం పునర్నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయిన ప్రభుత్వం ఇప్పుడు నివేదికల పేరుతో ఎన్నికల స్టంట్లు చేస్తోందని విమర్శించారు. తెలంగాణ అస్థిత్వంపై బీజేపీ నేతలు నిరంతరం దాడి చేస్తున్నారని, రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన దశాబ్దాల పోరాటాన్ని అవమానించడం వారి రాజకీయ సంస్కృతిగా మారిందని ఆయన అన్నారు. పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, అప్పటి నుంచే బీజేపీ తెలంగాణ వ్యతిరేక ధోరణి స్పష్టమైందని వ్యాఖ్యానించారు. తేజస్వి సూర్య వ్యాఖ్యలను సమర్థించిన రామచందర్ రావు తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. డీలిమిటేషన్ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి లేవనెత్తిన ఆందోళన సముచితమని పేర్కొంటూ, జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలకు సీట్లు తగ్గించడం దక్షిణ భారతానికి అన్యాయం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరినీ లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేయడం లేదని, తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటే దానిని రాజకీయ వేధింపులుగా చూపించడం సరైంది కాదన్నారు. బీజేపీ నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించకుండా ఉండాలని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ కపట ప్రేమ చూపుతోందని విమర్శిస్తూ, అమలు చేయకుండా ప్రచారం కోసం వాడుకుంటున్నారని అన్నారు. తెలంగాణ అస్థిత్వం కేవలం భౌగోళిక పరిమితి కాదని, ప్రజల హక్కుల ప్రతీక అని పేర్కొన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం వంటి విభజన హామీలను పదేళ్లుగా అమలు చేయలేదని బీజేపీపై మండిపడ్డారు. ఉత్తరాది సంస్కృతిని తెలంగాణపై రుద్దే ప్రయత్నం జరుగుతోందని, బతుకమ్మ, సమ్మక్క-సారలమ్మ జాతరల విశిష్టతను గుర్తించని నేతలు ఇప్పుడు వేయిస్తంభాల గుడి గురించి మాట్లాడటం దారుణమని అన్నారు. పునర్నిర్మాణం పేరుతో కాలక్షేపం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వారిని ఈ గడ్డపై సహించబోమని, కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణను సాధించిందని, బీజేపీ దానిని అవమానిస్తున్నదని అన్నారు. వరంగల్ ప్రజలు బీజేపీ నేతలకు తగిన బుద్ధి చెబుతారని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు.

## తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక నేతృత్వంలో.. క్రైస్తవులపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని నిరసిస్తూ ఐక్య కార్యచరణ సమావేశం ..

ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి హాజరు ...

1950 నాటి రాష్ట్రపతి ఆర్డర్ కు నలుగురు బ్రాహ్మణులే కారణం..

తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక ఆరోపణ...



తల్లాడ, 17 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)

భారత రాజ్యాంగం ఏర్పడిన 8 నెలల్లోనే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను నిరాకరిస్తూ వచ్చిన 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను, ఆనాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ,రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్, హిందూ మహాసభ సభ్యుడు కేయం మున్షి,క్రైస్తవుల ప్రతినిధి హెచ్ జీ ముఖర్జీ,ఈ నలుగురు బ్రాహ్మణుల వల్లనే ఆనాటి రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడ్డాయని దీనిని వెంటనే రద్దుచేసి పార్లమెంటులో చట్టం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఎమ్మార్పీఎస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ పేర్కొన్నారు.ఆ శుక్రవారం జరిగిన జరిగిన తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదికలో విజ్ఞప్తి చేశారు.దళితక్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు;బ్రదర్ సంగసాని శ్రీనివాస్ అధ్యక్షతన తల్లాడ అంబేద్కర్ భవన్ నందు శుక్రవారం సమావేశం జరిగినది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మరియు తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు హాజరై ప్రసంగిస్తూ.ఒకనాడు మా దేవాలయాల్లోకి రాకూడదని అన్నది "వివక్ష" అయితే,ఈనాడు ఒక దేవాలయములోనికి పోతే మీ ఎస్సీ హోదా రద్దు చేస్తాం అనడం కూడా "వివక్షే ".ఎస్టి,ఓసి,బీసీలు చర్చిలకు వెళ్తే రద్దు కాని రిజర్వేషన్లు కేవలం ఎస్సీలు చర్చికి వెళ్తే ఎందుకు రద్దు అవుతాయో వివరించాలని తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక డిమాండ్ చేసింది.1950లో కేవలం హిందూ దళితులు మాత్రమే ఎస్సీలు అన్నారు.1956లో సిక్కులు కూడా ఎస్సీలు అని,1990లో బౌద్ధులకు కూడా ఎస్సీ వర్తిస్తుందని ఆర్డర్ను సవరించారు.అదే తరహాలో దళిత క్రైస్తవులు కూడా ఎస్సీలు అని సవరించాలన్నారు.సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై క్రైస్తవ సంఘాలన్నీ ఒకే తాటిపై కొచ్చి,క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు అండగా నిలిచి,దళిత హక్కులను సాధించుకోవడానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో క్రైస్తవులంతా ఐక్య ఉద్యమాలకు సంసిద్ధులు కావాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ సమావేశంలో టిసిసి రాష్ట్ర కోశాధికారి రెవ.మేకల ప్రసాదరావు,సత్తుపల్లి నియోజకవర్గ ఏఐసిసి అధ్యక్షులు రెవ.కెనడీ రాజ్,టిసిసి జిల్లా నాయకులు రెవ.బాబురావు,ఎన్సిసి తల్లాడ మండల అధ్యక్షులు బ్రదర్.ఇసనపల్లి శ్రీనివాసరావు,ఏఐసిసి అధ్యక్షులు పాస్టర్ డానియల్,టిసిసి అధ్యక్షులు బ్రదర్.సాల్మన్ రాజ్ మరియు కె.వి ఇశ్రాయేలు,ఏసిఏ మండల అధ్యక్షులు రెవ.బిషప్ దారెల్లి తిమోతి,మేడి యాకోబు,దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కులఅంతరాలు లేనిసమాజాన్నినిర్మిద్దాం





**హన్మకొండ / జై భీమ్ న్యూస్ :**

78 సంవత్సరాల భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి అయిన ప్రతి మనిషికి కులం ఒక అడ్డుగోడల నిలుస్తున్నది. ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ హరిత హోటల్లో సన్నాహక సమావేశం కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షతనజరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవారెడ్డి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చుక్కయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య సిఐటీయూ కోశాధికారి బొట్ల చక్రపాణి ఇరువురు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో పురాభివృద్ధి చెందినప్పటికి సాటి మనిషిని తనతో సమానుడనే విజ్ఞాన కోల్పోతున్న దుస్థితి ఈ సమాజంలో కొనసాగుతుంది. కుల వివక్షత అంటరానితనం నేటికీ కొనసాగుతుంది. కుల మతాల పేరుతో విద్వే షాలు రెచ్చగొడు తున్న సమాజంలో పాలకవర్గాలు ప్రమాణం చేసిన ఈ అమానుషమైన కుల వివక్షను ఆరికట్టడంలో విఫలవుతున్నారు. అని వారన్నారు చట్టం ముందు అందరూ సమానులే కానీ మన రాజ్యాంగం లో ఉన్న... దేశవ్యాప్తంగా దళితులపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు, గ్యాంగ్, రేపులు సాంఘిక బహిష్కరణలు కుల దుహంకార హత్యలు కొనసాగుతున్నాయి పండుగ సందర్భంగా దళితుల పై దాడి క్షవరం చేయలేకపోవడం గ్రామాల్లో రచ్చబండ మీద కూర్చోలేకపోవడం పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండితే తినకపోవడం గుడిలోకి రానీయక పోవడం పట్టణాలలో దళితులకు ఇండ్లు కిరాయికి ఇవ్వకపోవడం హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి వంటి రకరకాల వివక్షత కొనసాగుతున్నాయని అసలు కులమే లేని వ్యవస్థని నిర్మించడం కోసం పాలకవర్గాల ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని వారు భవిష్యత్తులో కుల అంతరాల మీద ఆందోళన పోరాటాలని ఉధృతం చేయాలని వారు కోరారు. మంద సంపత్ కెవిపిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిబిఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ కెవిపిఎస్ 27 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ, ఎస్టీ, కమిషన్ ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అనేక జీవోలు చట్టాలు సాధించిందని రాష్ట్రంలో అట్టడుగు వర్గాలకు ఎక్కడా అన్యాయం జరిగిన అగ్ర భాగాన కెవిపీస్ నిలిచిందని రాజిలేని ఉద్యమాలు నిర్మిస్తుంది. ప్రభుత్వం రాజ్యాంగంపై పౌరులందరికీ సంపూర్ణ అవగాహన కల్పించాలని ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా అధికారికంగా ప్రకటించాలని వారి జయంతులను పురస్కరించుకొని రాష్ట్రమతట ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కెవిపిఎస్ ప్రకటించింది. గ్రామ గ్రామాన మండల జిల్లా స్థాయిలో పాటు రాష్ట్రస్థాయి కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తుందని అన్ని సామాజిక సంఘాలు కుల ప్రజా సంఘాల అందరు పాల్గొని ఈ సమానత్వ సంస్కృతి ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు ఐంకేశ్వరం రామచందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఐద్వా జిల్లా అధ్యక్షులు మండవరాజ్ రమాదేవి మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ కుల మతంతారా వివాహల వేదిక జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ ఇస్లావత్ రవీందర్ ముదుసు నారాయణ దళిత నాయకులు మాదాసి సురేష్, జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, కె వి పేస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం అశోక్ రిటైర్డ్ వార్డెన్ నాలగిరి కొమురయ్య, జిల్లా నాయకులు రేణిగుంట్ల చందర్, ఐత మారుతి, అనిత, సుమన్ సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రడం భరత్ కుమార్ గారి ఉపాధ్యాయ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**(పర్వతగిరి జై భీమ్ న్యూస్)**

పర్వతగిరి మండలంలోని (ఎం పి యూ పి ఎస్) సోమారం పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలందించిన శ్రీ రడం భరత్ కుమార్ గారు స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కలిసి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు– గౌస్ మొహిద్దీన్ గారు మాట్లాడుతూ, "తక్కువ కాలం మాత్రమే మా పాఠశాలలో పనిచేసినప్పటికీ, రడం భరత్ కుమార్ గారు విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధి పట్ల అపారమైన కట్టుబాటుతో పనిచేశారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు స్వయంగా ముందుకు వచ్చి ర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం, అలాగే తన స్వంత ఖర్చులతో స్కూల్ యూనిఫాంలు, స్కూల్ బ్యాగ్‌లను అందించడం ఆయన సేవాభావానికి నిదర్శనం" అని తెలిపారు.ఒక ఉపాధ్యాయునిగా వచ్చి, సమాజ సేవలో ముందుండే నాయకుడిగా ఎదగడం అరుదైన విషయం. భరత్ కుమార్ గారి జీవితంలో ఇది సువర్ణ అక్షరాలతో లెక్కించబడే ఘట్టం. (ఎం పి యూ పి ఎస్ )సోమారం పాఠశాలలో ఆయన జాయినింగ్ మరియు విరమణ ఎప్పటికీ గుర్తుండే సంఘటనలుగా నిలుస్తాయి. విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమ, బోధన పట్ల ఉన్న నిబద్ధతతో ఆయన అనతి కాలంలోనే విద్యార్థుల హృదయాలను గెలుచుకున్నారు" అని కొనియాడారు.అలాగే సహ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, భరత్ కుమార్ గారు తన సేవా కాలంలో క్రమశిక్షణ, నిబద్ధతతో విద్యార్థుల అభివృద్ధికి విశేషంగా కృషి చేసి పాఠశాలలో ప్రత్యేక ముద్ర వేశారని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి సమాజ సేవకు అంకితం కావడం గొప్ప నిర్ణయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె .నారాయణరెడ్డి, డి . సంపత్ రావు, పి . శైలజ, ఎం . కవిత, సోమారం గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, జమాల్‌పురం సర్పంచ్ జన్ను కనకయ్య, ఏ ఏ పి సి చైర్మన్ రాపాక రజిత, మెమో ఏ . బిక్షపతి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జి . లింగరెడ్డి, పి ర్ టీ యూ మండల అధ్యక్షులు భూక్య రాములు, పి ర్ టీ యూ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, డీటీఫ్ మండల అధ్యక్షుడు ఎం . రామ స్వామి, రాష్ట్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు పి . అశోక్ కుమార్ మరియు పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, రడం భరత్ కుమార్ గారి అభిమానులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ గారు మాట్లాడుతూ, తనపై చూపిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో మరింత కృషి చేస్తానని తెలిపారు.

## వరంగల్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ నియామకం

అధికారిక ఉత్తర్వులు జారీ



**వరంగల్, 17 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో మీడియా ప్రతినిధుల గుర్తింపు, సౌకర్యాల కల్పన, మరియు సమాచార వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించే దిశగా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్ర సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక శుక్రవారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. జిల్లాలో పనిచేస్తున్న పత్రికా ప్రతినిధుల అర్హతలను పరిశీలించడం, అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, పునరుద్ధరణ, మీడియా కార్యకలాపాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యతలు. కమిటీలో సభ్యులుగా శ్రీరామ్ రామచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, ఎండి హుస్సేన్ పాషా, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల్ల సోమేశ్వరరావు, పెద్దపల్లి వరప్రసాద్, బొడిగ శ్రీనివాస్, బొల్లెపల్లి రాజు నియమితులయ్యారు. వీరు వివిధ మీడియా వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తూ కమిటీ పనితీరుకు సహకరించనున్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆయుబ్ అలీ కమిటీకి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సమావేశాల నిర్వహణ, కార్యాచరణ అమలు, నిర్ణయాల సమన్వయం వంటి కీలక బాధ్యతలను ఆయన నిర్వర్తిస్తారు. ఇదిలా ఉండగా, ఈ కమిటీలో దక్షిణ మధ్య రైల్వే, టీజీఎస్ఆర్టీసీ ప్రతినిధులు, అలాగే సమాచార శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సభ్యులుగా ఉంటారు. వివిధ శాఖల సమన్వయంతో మీడియా వ్యవస్థను మరింత సమగ్రంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కొత్తగా ఏర్పడిన కమిటీపై తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీ ద్వారా జిల్లాలో మీడియా రంగానికి మరింత పారదర్శకత, నిష్పక్షపాత విధానం, మరియు సమర్థవంతమైన సేవలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కమిటీ ఏర్పాటు జిల్లాలోని జర్నలిస్టులకు ప్రోత్సాహం కలిగించడమే కాకుండా, ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

## రోడ్డు భద్రతకు ప్రజల భాగస్వామ్యం కీలకం: ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

హెల్మెట్ తప్పనిసరి - ప్రజలే మారాలి





**హసన్‌పర్తి, 17 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతాల్లో విశేష స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హసన్‌పర్తి సీఐ చేరాలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గ్రామంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి, హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటింపు వంటి అంశాలపై ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. యువకులు, విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రిలీఫ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రమేష్ సహకారంతో సుమారు 100 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. హెల్మెట్ ధారణ ప్రాణాలను కాపాడే కీలక రక్షణ చర్య అని అధికారులు వివరించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై ప్రమాణం చేసి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని హామీ ఇచ్చారు. కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తన ప్రసంగంలో మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రమాదాలను తగ్గించాలంటే చట్టాలు మాత్రమే సరిపోవని, ప్రజల సహకారం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని, అది కేవలం జరిమానా తప్పించుకోవడానికి కాదు, ప్రాణ రక్షణ కోసం అని చెప్పారు. హెల్మెట్ మన ప్రాణాలకు రక్షణ కవచంలాంటిదని, ప్రమాదం జరిగినప్పుడు తలకు తగిలే చిన్న గాయం కూడా ప్రాణాంతకంగా మారే అవకాశముందని హెచ్చరించారు. అలాంటి ప్రమాదాల నుంచి మనల్ని రక్షించేది హెల్మెట్ మాత్రమేనని స్పష్టం చేశారు. అలాగే, "మీరు వాహనంపై బయటకు వెళ్లినప్పుడు ఇంటి వద్ద మీ కోసం ఎదురుచూస్తున్న భార్య, పిల్లలు, తల్లిదండ్రులను గుర్తు పెట్టుకోవాలి. మీ భద్రత మీ కుటుంబ సంతోషానికి ముడిపడి ఉంది" అని భావోద్వేగంగా సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం లక్ష్యం ప్రజల్లో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు చురుకుగా స్పందించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవి, గోవర్ధన్, స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవినాయక్, డాక్టర్ రమేష్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదు

కఠిన అమలు: కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్, 17 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన–ప్రగతి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పెట్రోల్ బంక్ యజమానులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేందుకు "నో హెల్మెట్... నో పెట్రోల్" విధానాన్ని కఠినంగా అమలు చేయాలని పెట్రోల్ బంక్ యజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. పెట్రోల్ బంక్‌లకు వచ్చే వాహనదారులకు హెల్మెట్ అవసరంపై అవగాహన కల్పించాలని, నియమాలు పాటించే వారిని ప్రోత్సహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అందరూ సహకరించాలని కోరారు. అలాగే ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంచడంలో పెట్రోల్ బంక్ యజమానులు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ తెలిపారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమం చివరి రోజు సందర్భంగా, హెల్మెట్ ధరించి, సీట్ బెల్ట్ వేసుకుని వచ్చే వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వై.వి. గణేష్, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కిష్టయ్యతో పాటు పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

## టిటిసి వేసవి శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్

**హన్మకొండ, 17 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న టెక్నికల్ టీచర్ సర్టిఫికేట్ (టిటిసి) వేసవి శిక్షణ కోర్సులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులకు సంబంధించిన దరఖాస్తులను ఏప్రిల్ 18, 2026 నుండి ఏప్రిల్ 29, 2026 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు జూలై 1, 2025 నాటికి కనీసం 18 సంవత్సరాలు నిండి, గరిష్టంగా 45 సంవత్సరాల లోపు ఉండాలి. అలాగే ఎస్ఎస్‌సి లేదా సమాన అర్హతతో పాటు టిటిసి లోయర్ గ్రేడ్ ఉత్తీర్ణత సాధించి ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు. దరఖాస్తులు జిల్లా విద్యాశాఖ అధికారి, హనుమకొండ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. కోర్సుకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్ ꯡꯡ.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఋ.స్త్రశీజ.ఱఅ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ టిటిసి వేసవి శిక్షణ తరగతులు మే 1, 2026 నుండి జూన్ 11, 2026 వరకు మొత్తం 42 రోజుల పాటు నిర్వహించబడనున్నాయని వెల్లడించారు. దరఖాస్తుతో పాటు ఎస్ఎస్‌సి/సమాన అర్హత మెమో, టిటిసి లోయర్/హయ్యర్ మెమో, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు గెజిటెడ్ అధికారి సంతకంతో జతచేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.

# టీ20 వరల్డ్ కప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం.. కెనడా కెప్టెన్‌పై ఐసీసీ విచారణ!

**కెనడా, న్యూజిలాండ్ మ్యాచ్‌లో ఫిక్సింగ్ జరిగిందని ఆరోపణలు**

**కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా వేసిన ఓవర్‌పై ఐసీసీ ఏసీయూ విచారణ**

**ఒక డాక్యుమెంటరీ ద్వారా ఈ సంచలన విషయాలు వెలుగులోకి వచ్చిన వైనం**

**కెనడా క్రికెట్ బోర్డుపై మరికొన్ని అవినీతి ఆరోపణలపైనా దర్యాప్తు**

క్రికెట్ ప్రపంచాన్ని మ్యాచ్ ఫిక్సింగ్ భూతం మరోసారి వణికిస్తోంది. తాజాగా జరిగిన టీ20 ప్రపంచకప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కెనడా, న్యూజిలాండ్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా కెనడా జట్టు ఐసీసీ అవినీతి నిరోధక నిబంధనలను ఉల్లంఘించిందని, దీనిపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విచారణ ప్రారంభించిందని ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో తన కథనంలో వెల్లడించింది.కెనడాకు చెందిన 'ది ఫిఫ్త్ ఎస్టేట్' అనే ఇన్వెస్టిగేటివ్ ప్రోగ్రామ్.. 'కరప్షన్, క్రైమ్ అండ్ క్రికెట్' పేరుతో రూపొందించిన ఒక డాక్యుమెంటరీ ఈ సంచలన విషయాలను వెలుగులోకి తెచ్చింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన ఈ టోర్నీలో చెన్నై వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ మ్యాచ్‌లో కెనడా జట్టు కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా బౌలింగ్ చేసిన ఒక ఓవర్‌పై ప్రధానంగా ఆరోపణలు వెల్లువెత్తాయి.ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా 173 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం బౌలింగ్‌కు దిగిన కెనడా పేసర్లు తొలి రెండు ఓవర్లలో 35 పరుగులు ఇచ్చారు. మూడో ఓవర్ వేసిన స్పిన్నర్ సాద్ బిన్ జాఫర్ వికెట్ తీసి ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా మెయిడెన్ ఓవర్ పూర్తి చేశాడు. ఇలాంటి కీలక సమయంలో ఐదో ఓవర్ వేయడానికి కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా స్వయంగా బంతిని అందుకున్నాడు. ఆ ఓవర్లో ఒక నో-బాల్, రెండు వైడ్లతో సహా ఏకంగా 15 పరుగులు సమర్పించుకున్నాడు. ఉద్దేశపూర్వకంగానే ఆ ఓవర్లో భారీగా పరుగులు ఇచ్చారనేది ప్రధాన ఆరోపణ.కేవలం ఈ ఒక్క ఆరోపణే కాకుండా కెనడా క్రికెట్ బోర్డుపై ఐసీసీ అవినీతి నిరోధక విభాగం (ఏసీయూ) మరికొన్ని విచారణలు కూడా జరుపుతోంది. జాతీయ జట్టులో కొందరు ఆటగాళ్లను ఎంపిక చేయాలని కోచ్ ఖుర్రం చౌహాన్, బోర్డు సభ్యులు ఒత్తిడి చేసినట్లుగా ఉన్న ఒక ఫోన్ కాల్ ఆడియో గతంలో లీక్ అయింది. దీనిపైనా ఏసీయూ దర్యాప్తు చేస్తోంది.ఈ ఆరోపణలపై ఐసీసీ ఇంటిగ్రిటీ యూనిట్ జనరల్ మేనేజర్ ఆండ్రూ ఎఫ్‌గ్రేవ్ స్పందించారు. ఈ డాక్యుమెంటరీ విషయం తమ దృష్టికి వచ్చిందని, అయితే విచారణ దశలో ఉన్న అంశాలపై తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయలేమని ఆయన స్పష్టం చేశారు. ఐసీసీ నిబంధనల ప్రకారం దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఈ ఆరోపణలతో కెనడా క్రికెట్ బోర్డుతో పాటు టీ20 ప్రపంచకప్ పారదర్శకతపై నీలినీడలు కమ్ముకున్నాయి.






# శ్రేయస్ క్యాచ్‌కు సచిన్ ఫిదా.. అద్భుతమంటూ కితాబు




**పంజాబ్-ఎంఐ మ్యాచ్ లో శ్రేయస్ అయ్యర్ అద్భుత క్యాచ్**

**సచిన్ టెండూల్కర్ ప్రశంసలు**

**అది కేవలం అథ్లెటిజం కాదు, దాని వెనుక అద్భుతమైన అవగాహన అని వ్యాఖ్య**

**బౌండరీ లైన్ వద్ద గాల్లోనే బంతిని అందుకుని సహచరుడికి అందించడంపై కితాబు**

**తాను ప్రత్యక్షంగా చూసిన అత్యుత్తమ క్యాచ్‌లలో ఇదొకటని కొనియాడిన సచిన్**

గత రాత్రి ముంబై ఇండియన్స్ తో మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ పట్టిన ఓ అద్భుతమైన క్యాచ్‌పై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఆ క్యాచ్‌ను, తాను ప్రత్యక్షంగా చూసిన అత్యుత్తమ క్యాచ్‌లలో ఒకటిగా అభివర్ణించాడు. కేవలం అథ్లెటిజం మాత్రమే కాదని, దాని వెనుక అద్భుతమైన అవగాహన, సమయస్ఫూర్తి ఉన్నాయని సచిన్ ప్రత్యేకంగా విశ్లేషించాడు.శ్రేయస్ అయ్యర్ క్యాచ్ గురించి సచిన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ... "బంతి వేగాన్ని, ఎత్తును అంచనా వేయడం, బౌండరీ లైన్ ఎక్కడుందో గమనించుకోవడం, దాన్ని తొక్కకుండా సరైన సమయంలో గాల్లోకి లేవడం.. ఇవన్నీ అద్భుతం. అంతటితో ఆగకుండా, గాల్లో ఉండగానే బంతిని పట్టుకుని, కిందపడేలోపు తన సహచర ఫీల్డర్‌కు అందించాడు. ఆ సమయంలో తన టీమ్‌మేట్ ఎక్కడున్నాడో కూడా కచ్చితంగా తెలిసి ఉండాలి. ఇదంతా క్షణాల్లో జరిగిపోయింది" అని వివరించారు.ఇలాంటి ఫీట్ చేయాలంటే నమ్మశక్యంకాని అవగాహన, టైమింగ్, ఫిట్‌నెస్, సంయమనం అవసరమని సచిన్ తెలిపారు. "శ్రేయస్ అయ్యర్ అన్నింటినీ కచ్చితంగా అంచనా వేశాడు. నేను ప్రత్యక్షంగా చూసిన అత్యుత్తమ క్యాచ్‌లలో ఇది కచ్చితంగా ఒకటి" అని సచిన్ కొనియాడారు.

## బుమ్రాకు ఏమైంది? వికెట్ల వేటలో వెనకబడ్డ బౌలింగ్ కింగ్.. ఇర్ఫాన్ పఠాన్ విశ్లేషణ

**ఈ ఐపీఎల్ సీజన్ లో ఒక్క వికెట్ కూడా తీయని బుమ్రా**

**8.63 ఎకానమీతో పరుగులు సమర్పించుకున్న స్టార్ బౌలర్**

**బుమ్రా బౌలింగ్‌లో వేగం తగ్గడమే ప్రధాన కారణమన్న ఇర్ఫాన్ పఠాన్**

ఐపీఎల్ అంటేనే పరుగుల ప్రవాహం.. కానీ, ఆ పరుగులకు అడ్డుకట్ట వేయడంలో దిట్ట అయిన 'యార్కర్ కింగ్' జస్‌ప్రీత్ బుమ్రా ఇప్పుడు తడబడుతున్నాడు. సాధారణంగా బుమ్రా స్పెల్ పడుతుందంటే బ్యాటర్లు వణికిపోతారు. కానీ తాజా సీజన్ గణాంకాలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. వరుసగా ఐదు మ్యాచుల్లో బరిలోకి దిగిన బుమ్రా, ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. కేవలం వికెట్లు పడకపోవడమే కాదు, 8.63 ఎకానమీతో పరుగులు సమర్పించడం ఆయన స్థాయికి తగని ప్రదర్శనగా కనిపిస్తోంది. ఇదే దారిలో కోల్‌కతా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా మూడు మ్యాచులు ఆడి ఒక్క వికెట్ ఖాతాలో వేసుకోలేక చతికిలపడ్డాడు.బుమ్రా వైఫల్యంపై టీమ్ ఇండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ఆసక్తికర విశ్లేషణ చేశారు. బుమ్రా బౌలింగ్‌లో వేగం తగ్గడమే ప్రధాన సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం బుమ్రా సగటు వేగం కేవలం 130 కి.మీ మాత్రమే ఉండటం ఆశ్చర్యకరం. "బుమ్రా తన కోటాను పూర్తి చేసే క్రమంలో దాదాపు 44 శాతం స్లో బంతులనే సంధిస్తున్నాడు. అంటే ప్రతి రెండు బంతుల్లో ఒకటి స్లో బాల్ వస్తోంది. ఇలా ఎక్కువగా స్లో బంతులపై ఆధారపడటం వల్ల వికెట్లు రావడం కష్టమవుతోంది" అని పఠాన్ విశ్లేషించారు. స్పీడ్‌ను పెంచి, అడపాదడపా మాత్రమే స్లో బంతులను వేస్తే ప్రత్యర్థి బ్యాటర్లు ఇబ్బంది పడతారని, ఇది చాలా చిన్న మార్పు అని ఆయన సూచించారు.ముఖ్యంగా పంజాబ్‌తో జరిగిన తాజా మ్యాచ్‌లో బుమ్రా 4 ఓవర్లలో 41 పరుగులు ఇచ్చినా ఒక్క వికెట్ తీయలేకపోవడం ఆయన ప్రస్తుత ఫామ్‌ను వెక్కిరిస్తోంది. ప్రభ్‌సిమ్రన్ వంటి కుర్రాళ్లు సైతం బుమ్రా బౌలింగ్‌ను అలవోకగా ఆడేస్తుండటం గమనార్హం. రాజస్థాన్‌తో జరిగిన పోరులో తన తొలి బంతినే వైభవ్ సూర్యవంశీ బౌండరీకి పంపడం బుమ్రా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే అంశమే. ప్రపంచ మేటి బౌలర్‌గా పేరున్న బుమ్రా, తన సహజ సిద్ధమైన వేగాన్ని నమ్ముకుని మళ్లీ ట్రాక్‌లోకి వస్తాడని క్రికెట్ ప్రేమికులు ఆశిస్తున్నారు.



# గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్... టాస్ గెలిచిన కేకేఆర్

**ఐపీఎల్ 2026: గుజరాత్‌పై టాస్ గెలిచిన కోల్‌కతా**

**మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించిన కెప్టెన్ రహానే**

**స్వేచ్ఛగా ఆడాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడి**

**ఒక మార్పుతో బరిలోకి కేకేఆర్, మార్పుల్లేకుండా ఆడుతున్న గుజరాత్ జట్టు**

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. గుజరాత్ టైటాన్స్ (జీటీ), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మ్యాచ్‌లో కోల్‌కతా కెప్టెన్ అజింక్య రహానే టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు.ఈ సందర్భంగా రహానే మాట్లాడుతూ.. తమ బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడి మంచి స్కోరు సాధించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. "ఇప్పటివరకు ఛేజింగ్, ఫస్ట్ బ్యాటింగ్ రెండూ ప్రయత్నించాం. ఈసారి ముందుగా బ్యాటింగ్ చేసి స్కోరును కాపాడుకోవడం మంచిదని భావిస్తున్నాం. మా బ్యాటర్లకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలనుకుంటున్నాం" అని అన్నాడు. తుది జట్టులో ఒకే ఒక మార్పు చేసినట్లు, ఫిన్ అలెన్ స్థానంలో టిమ్ సీఫెర్ట్‌ను తీసుకున్నట్లు వెల్లడించాడు.మరోవైపు, గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. తాము టాస్ గెలిచి ఉంటే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. వాతావరణం వేడెక్కుతున్నందున రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం ఉండొచ్చని అంచనా వేశాడు. గత మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యం చెందామని, చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకొని ముందుకు సాగుతామని తెలిపాడు. గుజరాత్ జట్టులో ఎటువంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతున్నట్లు స్పష్టం చేశాడు.

కోల్‌కతా నైట్ రైడర్స్

అజింక్య రహానే (కెప్టెన్), టిమ్ సీఫెర్ట్, సునీల్ నరైన్, కామెరాన్ గ్రీన్, అంగ్‌క్రిష్ రఘువంశీ (వికెట్ కీపర్), రోవ్‌మన్ పావెల్, రింకూ సింగ్, రమణ్‌దీప్ సింగ్, అనుకుల్ రాయ్, వైభవ్ అరోరా, కార్తీక్ త్యాగి.కోల్‌కతా ఇంపాక్ట్ సబ్స్: వరుణ్ చక్రవర్తి, ఫిన్ అలెన్, తేజస్వి దహియా, నవదీప్ సైనీ, మనీష్ పాండే.

గుజరాత్ టైటాన్స్

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, అశోక్ శర్మ, కగిసో రబాడ, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ.

గుజరాత్ ఇంపాక్ట్ సబ్స్: జాసన్ హోల్డర్, షారుఖ్ ఖాన్, మానవ్ సుతార్, కుల్వంత్ ఖేజ్రోలియా, అనూజ్ రావత్.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



# హక్కుల రక్షణలో పుష్పరాజ్: ఢిల్లీ హైకోర్టులో అల్లు అర్జున్ పిటిషన్

**తన అనుమతి లేకుండా తన పేరు, ఫొటోలు, వాయిస్ వాడకూడదంటూ బన్నీ పిటిషన్**

**ఈరోజు విచారించనున్న జస్టిస్ తుషార్ రావు గెడెల ధర్మాసనం**

**ఇప్పటికే కోర్టు నుంచి రక్షణ పొందిన అమితాబ్, రజనీకాంత్ తదితరులు**

సినిమా రంగంలో తనదైన బ్రాండ్ సృష్టించుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ఇప్పుడు తన వ్యక్తిగత హక్కుల పరిరక్షణ కోసం న్యాయక్షేత్రంలో అడుగుపెట్టారు. తన అనుమతి లేకుండా తన పేరు, ఫొటోలు, చివరకు తన వాయిస్‌ను కూడా వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోకుండా చూడాలని కోరుతూ ఆయన ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ముప్పు పొంచి ఉన్న ఈ కాలంలో సెలబ్రిటీల వాయిస్, ముఖచిత్రాలను మార్ఫింగ్ చేసి ప్రకటనలకు వాడుకుంటున్న తీరుపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జస్టిస్ తుషార్ రావు గెడెల ధర్మాసనం ఇవాళ ఈ సివిల్ సూట్‌ను విచారించనుంది. గతంలో అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ వంటి దిగ్గజాలు పొందిన రక్షణనే ఇప్పుడు అల్లు అర్జున్ కూడా కోరుతున్నారు. తన ప్రమేయం లేని వ్యాపారాల్లో తన పేరు వాడటం వల్ల బ్రాండ్ విలువ దెబ్బతింటుందన్నది ఆయన ప్రధాన వాదన.

# కోలీవుడ్‌ను వణికిస్తున్న వరుస లీకులు.. ఈసారి రజనీ 'జైలర్ 2' వంతు

**సూపర్‌స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2' షూటింగ్ వీడియో లీక్**

**కొన్ని రోజుల క్రితమే 'జన నాయగన్' చిత్రానికీ ఇదే పరిస్థితి**

**లీకైన కంటెంట్ షేర్ చేస్తే కఠిన చర్యలన్న నిర్మాణ సంస్థ**

**లీకులను ప్రోత్సహించవద్దని అభిమానులకు చిత్ర బృందం విజ్ఞప్తి**

కోలీవుడ్‌లో లీకేజీల కలకలం ఆగడం లేదు. ఇటీవల విజయ్ 'జన నాయగన్' చిత్రం నుంచి కీలక సన్నివేశాలు బయటకు రావడం మరువకముందే, తాజాగా సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' సినిమాకు కూడా లీకుల బెడద తప్పలేదు. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఫుటేజీ ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావడం తమిళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తోంది. ఈ అనూహ్య పరిణామంతో అప్రమత్తమైన నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ వెంటనే రంగంలోకి దిగింది. తమ యాంటీ పైరసీ బృందం సోషల్ మీడియాను నిరంతరం గమనిస్తోందని స్పష్టం చేసింది. లీకైన వీడియోలను షేర్ చేసినా, ప్రమోట్ చేసినా సంబంధిత సోషల్ మీడియా ఖాతాలపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఆ అకౌంట్లను శాశ్వతంగా తొలగిస్తామని గట్టిగా హెచ్చరించింది. ఈ చిత్రంలో రమ్యకృష్ణ, యోగి బాబుతో పాటు మోహన్‌లాల్, శివరాజ్ కుమార్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ చిత్రం నుంచి ఎలాంటి లీకేజీలను ప్రోత్సహించవద్దని, కేవలం అధికారిక అప్‌డేట్స్ కోసం మాత్రమే వేచి చూడాలని చిత్ర బృందం అభిమానులను కోరింది. వరుసగా స్టార్ హీరోల సినిమాలకే ఇలాంటి అనుభవాలు ఎదురవుతుండటంతో కోలీవుడ్‌లో ఇప్పుడు ఈ అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది.






# తప్పు ట్రైన్ ఎక్కితే దిగిపోవడమే మంచిది.. విడాకులపై స్పందించిన హన్సిక!

**సోహెల్ తో విడాకులు తీసుకున్న హన్సిక**

**తనకు వ్యక్తిగత ప్రశాంతతే ముఖ్యమని వెల్లడి**

**కష్టకాలంలో తన కుటుంబం అండగా నిలిచిందన్న హన్సిక**

తెలుగు, తమిళ చిత్రాలతో 'యాపిల్ బ్యూటీ'గా పేరు తెచ్చుకున్న హన్సిక, తన విడాకుల వార్తలపై ఎట్టకేలకు మౌనం వీడారు. భర్త సోహెల్ కతురియాతో నాలుగేళ్ల బంధానికి స్వస్తి పలుకుతూ ముంబై కోర్టులో విడాకులు తీసుకున్నట్లు వస్తున్న వార్తలపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. "మనం తప్పు ట్రైన్ ఎక్కామని తెలిసినప్పుడు, వీలైనంత త్వరగా దిగిపోవడమే మంచిది" అంటూ వైవాహిక బంధం ముగియడంపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. తన నిర్ణయం పట్ల తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆమె స్పష్టం చేశారు. జనాలకు హెడ్ లైన్స్, క్లిక్ బైట్స్ కావాలి కానీ, తనకు వ్యక్తిగత ప్రశాంతత అంతకంటే ముఖ్యమని హన్సిక పేర్కొన్నారు. విడాకుల తర్వాత మానసిక ప్రశాంతత కోసం జపాన్ వెళ్లి వచ్చానని, ఈ కష్టకాలంలో తన కుటుంబం అండగా నిలిచిందని తెలిపారు. 2022లో అట్టహాసంగా జరిగిన ఈ వివాహం, ఓటీటీలో డాక్యుమెంటరీగా కూడా విడుదలైంది. అప్పట్లో హన్సిక తన స్నేహితురాలి మాజీ భర్త అయిన సోహెల్ ను పెళ్లాడడం చర్చనీయాంశం అయింది. ఇప్పుడు వీరిద్దరి బంధం కూడా ముగియడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఏదేమైనా, తన శ్రేయస్సుకే ప్రాధాన్యతనిస్తూ హన్సిక తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.